లివిరి గ్రామ దళితులకు భూములు అప్పగించాలి : సీపీఐ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లాలోని భామిని మండలం లివిరి గ్రామానికి చెందిన దళిత రైతులకు చెందిన భూములను అధికారులు తిరిగి వారికి అప్పగించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక కు మంగళవారం వినతి పత్రం అందజేశారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి కె.మన్మథరావు మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఈ గ్రామానికి చెందిన దళితులకు 30 ఎకరాల డి.పట్టా భూమిని సాగు చేసుకునేందుకు మంజూరు చేయడం జరిగిందని అయితే అనకాపల్లి ప్రాంతానికి చెందిన గుర్రం వరప్రసాద్ అనే వ్యక్తి గత 20 సంవత్సరాలు నుంచి దళితుల పండించిన పంటను దౌర్జన్యంగా లాక్కుంటూ ఈ భూమి నా స్వాధీనంలో ఉన్నదని ఎదురుదాడికి

పాల్పడడం ఎంతవరకు సమంజసం అన్నారు.ఈ విషయంపై పలుమార్లు బామిని తాసిల్దార్ కు వినతి పత్రాలు అందజేసినప్పటికీ నేటి వరకు దళితుల భూములపై జరుగుతున్న అన్యాయాన్ని అడిగేందుకు ఒక్క రెవెన్యూ అధికారి కూడా రాలేదన్నారు.కావున ఈ సమస్యపై తక్షణమే జిల్లా అధికారులు దృష్టి సారించి దళితుల భూములను తిరిగి వారికి చెందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ భామిని మండల తాసిల్దార్ కు ఫోన్లో మాట్లాడి దళితులకు సమస్యను పరిశీలించి సంబంధిత రిపోర్టును అందచేయాలని ఎమ్మార్వో ను ఆదేశించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి ఆర్ వి ఎస్ కుమార్, బీహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి గుజ్జి జనార్ధన్, సిపిఐ నియోజకవర్గ నాయకులు ఇవి నాయుడు,సిపిఐ నాయకులు అల్లుబోయిన అప్పలనాయుడు, పసుపురెడ్డి శంకర్రావు బీటీ నాయుడు, దళిత నాయకులు శిర్ల నానాజీ పొట్నూరు జయమ్మ కూరంగి గోపి నాయుడు సుందరమ్మ కృష్ణారావు చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పరుగులు పెట్టాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండల పరిధిలో అభివృద్ధి పరుగులు పెట్టాలని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు సక్రమంగా లబ్ధిదారుల విషయంలో అధికార యంత్రాంగం చిత్తశుద్ధిగా ముందుకు సాగాలని మండల ప్రత్యేక అధికారి ఎం. సుధారాణి సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఆమే మండల పరిధిలో గల అధికారులతో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యూ.ఎస్, ఐసిడిఎస్, విద్యాశాఖ తదితర అధికారులతో సమీక్ష నిర్వహించి జరుగుతున్న పనులపై ఆరా తీశారు. ముఖ్యంగా గృహ నిర్మాణ శాఖ మరింత మెరుగు పడాలని, అలాగే ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ప్రజలకు చేరవేయాలని గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ జి.రమేష్‌తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాసాపేటలో గృహనిర్మాణాలు పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని కాసాపేట సచివాలయ పరిధిలోని కొత్తగా నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను మండల ప్రత్యేక అధికారైన జిల్లా పౌరసరఫరాల అధికారి ఐ రాజేశ్వరి మంగళవారంనాడు మండలాధికారులు సచివాలయ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. కాసాపేట లేఅవుట్లో త్వరిత గతన ఇళ్లనిర్మాణాలు చేపట్టాలన్నారు. వివిధ ప్రభుత్వ పథకాల గూర్చి ఆరాతీసి పలు సూచనలు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బందితో, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించి గ్రామాల్లో అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసేలా లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు. అన్ని గ్రామాల్లో గృహ నిర్మాణాలు పూర్తి జరిగేలా కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు తహసిల్దార్ ప్రసన్నకుమార్, పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మ పాల్గొన్నారు.

రైలు ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర - కొమరాడ : మండలం లో అర్తాం గ్రామానికి చెందిన కొప్పరి వెంకట రమణ 26 సంవత్సరాలు యువకుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. మంగళవారం తెల్లవారు జామున సోమి నాయుడు వలస రైల్వే గేటు మధ్యలో రైలు పట్టాలు దాటుతున్న సమయంలో గుర్తు తెలియని రైలు ఢీకొందని సమీపంలో ఉన్న పోలం చూసేందుకు వెలుతున్న సమయంలో పట్టాలు దాటుతుండగా ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెప్పారు. రైల్వే పోలీసులు జీఆర్పీ సి రత్నకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ఆయన తెలిపారు.

పంట మార్పిడితో ఎన్నో ప్రయోజనాలు

విశాలాంధ్ర -పాచిపెంట : రైతులు వేసిన పంటనే మరలా మరలా వేయడం ద్వారా భూసారవంతం తగ్గి దిగుబడి అమాంతంగా తగ్గిపోతుంది అని పంట మార్పిడితో ఎన్నో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మండలంలో మొక్కజొన్న తర్వాత మరల మొక్కజొన్న సాగు చేసే అలవాటు ఎక్కువగా ఉందని రబి సీజన్లో మొక్కజొన్న వేసిన తర్వాత మరల ఖరీఫ్ సీజన్ మొక్కజొన్న వెయ్యటానికి 70 నుండి 80 రోజుల వ్యవధి ఉంటుందని ఈ సమయంలో పెసర లేదా మినుము వేసుకుంటే పంట మార్పిడి ప్రయోజనాలను కొంతవరకు సాధించవచ్చునని వ్యవసాయ అధికారి అన్నారు. పొంచాలి గ్రామంలో రైతులు పొంచాలి ఈశ్వరరావు కలువలపల్లి సోంబాబు క్షేత్రాలలో వేసవి పెసర మరియు మినుము విత్తనాలను చెల్లించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి అపరాల సాగుతో అదనపు ఆదాయం వస్తుందని ఈ ఆదాయంతో వచ్చే ఖరీఫ్ సీజన్ కు పెట్టుబడి కలిసి వస్తుందని వేసవి అపరాలు సాగు ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - బెలగాం : గుర్తు తెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పార్వతీపురం రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొమరాడ మండలం అర్తాం - సోమినాయుడు వలస రైల్వే గేటు మధ్యలో రైలు పట్టాలు దాటుతుండగా పార్వతీపురం నుండి రాయగడ వైపు మూడవ లైన్ లో వెళ్తున్న గుర్తు తెలియని రైలు ఢీ కొని అర్తాం గ్రామానికి చెందిన కొప్పర వెంకటరమణ (26) మృతి చెందాడు. సమీపంలో ఉన్న అతని పోలం చూసేందుకు వెలుతున్న సమయంలో పట్టాలు దాటుతుండగా ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రి మార్చ్యురీకి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అందచేసినట్లు పార్వతీపురం జీఆర్పీ హెచ్సి రత్నకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రహదారిలో గోతులను పూడ్చండి మహాప్రభో..!

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పట్టణానికి ఆనుకొని ఉన్న గ్రామాలకు వెళ్లే రహదారిలో ఏర్పడిన గోతులను పూడ్చి వాహనదారులను ప్రమా దాల నుంచి రక్షించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, సాలూరు ఇన్చార్జ్ గేదెల రామకృష్ణ, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురం పట్టణము నుండి వెంకంపేట, వైకేయం కాలనీ మీదుగా విశాఖపట్నం వెళ్లే రహదారిలో గోతులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే పార్వతీపురం నుండి వెంకంపేట మీదుగా ఒడిశాకు, పార్వతీపురం నుండి అడ్డాపుశీల గ్రామం మీదుగా వెళ్లే గోతులను, వై.కె.యం. అఫీషియల్ కాలనీ వద్ద గల రోడ్డుపై నిర్మించిన గోడను సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. కల్వర్టు కూలి సుమారు మూడేళ్లు గడుస్తున్నా గతంలో వైసిపి, ఇప్పుడు కూటమి పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో కూటమి పాలకులు ఆయా రోడ్లలో గోతులను, ఎన్నికల హామీలలో ఒకటిగా చూపించి అధికారంలోకి వచ్చారన్నారు. గోతుల రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం ప్రజల దౌర్భాగ్యమన్నారు. తక్షణమే ఆయా రోడ్లలో గోతులు పూడ్చి, రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గోడను కల్వర్టు నిర్మించి తొలగించాలని కోరారు.

మే 10న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - బెలగాం : న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించడానికి, వివాదాలను ముందు దశలోనే పరిష్కరించడానికి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా కమిటి అధ్యక్షులు ఎస్.దామోదర రావు తెలిపారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి మే 10వ తేదీన మొదటి జాతీయ లోక్ అదాలత్ జిల్లా కోర్ట్ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా ప్రజలు పెండింగ్ లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవచ్చునని సూచించారు. సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, ఇతర వివాదాలను పరిష్కరించడానికి లోక్‌అదాలత్ వారదిగా ఉపయోగ పడుతుందని అన్నారు. కక్షిదారులు రాజీ చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గుతాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగేకన్నా కేసులను సామరస్యం పరిష్కరించుకుని రాజీ చేసుకోవడమే ఉత్తమ మార్గమని తెలిపారు. కోర్టుకు ఎటువంటి ఫీజు చెల్లించకుండా, కేసులు రాజీ చేసుకోవచ్చని సూచించారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారమైతే కోర్టుకు మొదట చెల్లించిన రుసుమును కక్షిదారులకు కోర్ట్ తిరిగి చెల్లిస్తుందన్నారు. లోక్ అదాలత్ లో బాధితులకు న్యాయం త్వరగా లభించే అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క కక్షిదారుడు వినియోగించుకుని లబ్ధి పొందాలని ఆయన తెలిపారు.

ఇళ్ల స్థలాలు, ఇళ్ళు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ ధర్నా

విశాలాంధ్ర - కురుపాం : పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, ఇళ్ల నిర్మాణానికి రూ 5లక్షలు ప్రభుత్వ గ్రాంట్ ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు, మంగళవారం కురుపాం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదట ధర్నా చేపట్టారు , ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ల స్థలాలు పట్టణాల్లో రెండు సెంట్లు,గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇల్లు నిర్మాణం పూర్తి కోసం రూ 5 లక్షలు చొప్పున మంజూరు చేయాలని, భూమి లేని నిరుపేదలకు సాగుభూములువంచాలని,డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటం నడిపిన ఫలితంగానే రాష్ట్ర మంత్రివర్గం పట్టణాల్లో రెండు సెంట్లు,గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ స్వాగతిస్తూ, రాజకీయాల కోసం

కాలయాపన చేయకుండా వెంటనే ఇళ్ల స్థలాల మంజూరు మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు పట్టణాలలోఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చినప్పటికీ నిర్మాణ్ణానికి ఉపయోగకరమైన స్థలాలు కాకపోవడంతో నిర్మాణాలు జరుగలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టాణాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామన్న వాగ్దానాన్ని అమలు చేయాలన్నారు, ఇటుక, ఇసుక, కంకర, ఇనుము తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా రూ 5 లక్షల పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలి, నిర్మాణానికి సిమెంటు ఇసుక,ఇనుము, ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని, ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో గ్రామాల్లో నివాసయోగ్యంగా గృహ నిర్మాణాలకి నివాసయోగ్యమైన ప్రాంతా లను గుర్తించాలి, గత వైసిపి ప్రభుత్వం హయంలో ఏర్పాటు చేసిన లేఅవుట్లను మార్పు చేసి పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెట్లు చెప్పున ఇళ్లస్థలాలు కేటాయించాలని, రోడ్లు, విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నము ఈ కార్యక్రమం లొ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య,సమితి సభ్యులు మండంగి సింగన్న గిరిజనులు పాల్గొన్నారు.

ఐటీడీఏ వెనుక గల క్వార్టర్స్ స్థలం కబ్జా

విశాలాంధ్ర - పాడేరు : అల్లూరి జిల్లా కేంద్రంలో ఐటీడీఏ అనుకొని ఉన్న క్వాటర్స్ స్థలం కబ్జాకు గురైంది. క్వార్టర్స్ లో ఉన్న మిగులు ఖాళీ స్థలంలో చుటురా గ్రీన్ మేట్ కంచే వేసి గుట్టుచప్పుడుగా పునాదులు తవ్వి నిర్మాణం చేపడుతున్నారు .దీన్ని అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూచి చూడనట్లుగా వదిలివేయడం వెనుక అనేక అనుమానాలు తావి స్తున్నాయి. ప్రభుత్వ స్థలాలు కాపాడాల్సిన రెవెన్యూ పంచాయతీ అధికారులు ఆ స్థలాలను గుర్తించడంలో పాడేరు మండల కేంద్రంలో పూర్తిగా విఫలం చెందారు అనడంలో ఏ మాత్రం అతీయోసక్తి లేదు. దీంతో రెవిన్యూ అధికారులపై ఆరోపణలు కూడా ఆదిశగా బలంగా వినిపిస్తున్నాయి. పాడేరు పట్టణంలో ఎక్కడ చూసినా కబ్జాకు గురి అవుతున్న

పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు ప్రభుత్వ స్థలాలను గుర్తించి ప్రభుత్వ స్థలాలకు గండి కొడుతున్న చోటామోటా నాయకులను అలాగే ప్రభుత్వ అధికారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన మేధావులు, ప్రజలు కోరుతున్నారు పత్రికల్లో కథనాలు వస్తే తప్ప అధికారులకు స్పందించే పరిస్థితి పాడేరు లో లేదు కనీసం వార్త కథనాలు చూసి కూడా వాళ్ళలో చలనం రావడం లేదని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది అధికారులు కొంతమంది చోటామోటా రాజకీయ నాయకులు చిన్నచితక పత్రిక విలేకరులు కలిసి ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడుతున్న వారికి బినామీలుగా వివరిస్తూ వారిచ్చే కాసులు తీసుకొని దర్జాగా జల్సాలు చేస్తూ జేబులు నింపుకుంటున్న పరిస్థితి నేడు నెలకొంది. జిల్లాలో కజ్జకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను ఉన్నత స్థాయి అధికారులు కాపాడాలని పలువురు కోరుతున్నారు అటుగా అధికారులు చర్యలు చేపడతారో లేదో వేచి చూద్దాం.

భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు

ముందస్తు చర్యలు చేపడుతున్న సీఐ వినోద్‌బాబు

విశాలాంధ్ర - చింతపల్లి : ఈ నెల 24 నుంచి 27 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించ నున్న గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర కు సంబం ధించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా ముందస్తు చర్యలలో భాగంగా స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు స్థానిక సీఐ ఎం వినోద్ బాబు నేతృత్వంలో ఎస్సైలు వెంకటేశ్వరరావు, రమణలు ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం, శతకం పట్టు, అమ్మవారి గరగలు కొలువై ఉన్న సుర్ల కుటుంబీకుల గృహ పరిసరాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయం వద్దకు విచ్చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజుతో ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐలకు మాజీ మంత్రి బాలరాజు జాతరకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి పసుపులేటి వినాయకరావు, ఇంటెలిజెన్స్ ఏ ఎస్ ఐ రమణమూర్తి,, గ్రామస్తులు ఎస్ వనరాజు, వి రవీంద్ర, టి. రమణ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే అథార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - జీకే వీధి : నేషనల్ హైవే విస్తీర్ణంలో భాగంగా రోడ్ ఇరువైపులా షాపులు, ఇల్లులు కోల్పోయిన లబ్ధిదారులకు ఉపాధి అవకా శాలు యూనిట్ విశాఖపట్నం మాల్వియా ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పచ్చళ్ళు, కొవ్వొత్తులు, ఫినాయిల్, సాంపులు తయారీ వీటిపై మూడు రోజులు రింతాడా పంచాయతీ

కేంద్రంలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని నేషనల్ హైవే అదర్టీ అధికారులు చిరంజీవి, అరుణ్ కుమారి తెలిపారు. ముఖ్య అతిథులుగా సూపర్ సర్పంచ్ బొబ్బిలి వెంకట్రావు, పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్, వైస్ సర్పంచ మడపల సోమేశ్ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఉపాధి నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ ద్వారా ఉపాధి అవకాశాలు యూనిట్ విశాఖపట్నం మాల్వియా ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు వృత్తి నైపుణ్యం శిక్షణ పొందాలన్నారు . ఈ శిక్షణ పొందడంతో ఉపాధి అవకాశాలుకు స్వతగా ఆర్థికంగా.ఎదిగే ఆస్కారం ఉంటాయని షాపులు ఇల్లులు కోల్పోయిన లబ్ధిదారులకు ఆయన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు చిరంజీవి, అరుణకుమారి,, పంచాయితీ సూపర్ సర్పంచ్ బొబ్బిలి వెంకట్రావు, వైస్ సర్పంచ్ మడపల సోమేశ్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ అరుణకుమార్,, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ హెచ్‌పి రమ్యశ్రీ మృతి తీరని లోటు

ఏయూ వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణరావు

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని బెన్నవరం ఆరోగ్య ఉప కేంద్రం/ (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) లో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎం ఎల్ హెచ్ పి)గా విధులు నిర్వర్తిస్తున్న గసాడి రమ్యశ్రీ మృతి తీరని లోటని ఆంధ్ర యూనివర్సిటీ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు అన్నారు. సోమవారం చింతపల్లి మండలం కొమ్మంగి గ్రామంలో రమ్యశ్రీ అంత్యక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు , ఏజెన్సీలోని వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారులు, సిబ్బంది,హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణరావు మాట్లాడారు వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ, స్థానికులు, అధికారుల మన్ననలు పొందిన రమ్యశ్రీ చిన్న వయసులోనే కుక్క కాటు వలన కలిగిన రేబిస్ వ్యాధితో మృతి చెందడం విచారకరమన్నారు. ఆమె మృతి తీరని లోటన్నారు. రమ్యశ్రీ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బందితో పాల్గొన్నారు.

జి.మాడుగులలో భారీ వర్షం : ఇబ్బందులు పడ్డ జనజీవనం

విశాలాంధ్ర - జి. మాడుగుల : మండలంలోని మంగళవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి మంగళవారం వారపు సంతకు వచ్చిన ప్రజలు, వ్యాపారులు పలు ఇబ్బందులు పడ్డారు. మండల కేంద్రంలో వరద నీరు వల్ల రహదారి బురద మాయంగా మారింది. భారీ ఈ దురు గాలికి ఒక వ్యాపారి షెడ్ రేకులు నేల మట్టమయ్యింది.

1/70 చట్టాన్ని అమలు చేయాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల : 1/70 చట్టాన్ని మండలంలో అమలు చేయాలని విసా మండల పోరం అధ్యక్షులు లక్కే రామకృష్ణ. మరియు ఉపా ధ్యక్షులు డిమాండ్ చేసారు. మంగళవారం వారు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాటాడుతూ, అక్రమ కట్టడాలని వరించాలని, భీనామీ నివారణ చట్టాన్ని అమలు చేయాలని, గిరిజనుల చేపడుతున్న పోడు భూములను సాగు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విసా ఉప అధ్యక్షులు శ్రీను మండల సెక్రెటరీ బాలకృష్ణ. చంద్రమోహన్ సుధాకర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

వైసీపీ మండల అధ్యక్షులు గిరిప్రసాద్‌కి ఎంపీ, ఎమ్మెల్యేల సత్కారం

విశాలాంధ్ర - జీకే విధి : గూడెం కొత్త వీధి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైసీపీ నూతన మండల అధ్యక్షులుగా నియమితులైన కంకిపాటి గిరి ప్రసాద్‌కి పాడేరులో ఎంపీ గుమ్మ తనుజరాణి, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు,మాజీ ఎమ్మెల్యే కొట్టిగుళ్ల భాగ్యలక్ష్మి దుస్సాగతం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా గిరిప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు మండల అధ్యక్షులుగా నియమించినందుకు ఎంపీ తనిజారాణి కి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజ్ కి భాగ్యలక్ష్మి కి రుణపడి ఉంటూ పార్టీ బలోపేతానికి నా వంతు సహాయశక్తుల కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గూడెం కొత్త వీధి మండల వైసీపీ నాయకులు ఎంపీ ఎమ్మెల్యేలకు కలిసి అనేక సమస్యలు పార్టీ బలోపేతానికి అనేక సలహాలు సూచనలు పార్టీ పెద్దలు సూచనలు సలహాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జీ.కే వీధి ఎంపీపీ బోయిన కుమారి, దేశగిరి నాగులమ్మ, పోతరాజు బాలయ్య, చల్లా నరేష్, లమ్మసింగి రమేష్,మచ్చల మత్య రాజు, మొట్టడం సత్యనారాయణ,కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, కంకిపాటి నారాయణ, కంకిపాటి శ్రీరాములు,, సిరిమల రామారావు, బొబ్బిలి లక్ష్మి ఈశ్వరమ్మ, రాంబాబు, చింతపల్లి మండల ఎంపీపీ జడ్పిటిసి రెండు మండలాల ముఖ్య వైసీపీ నేతలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రాజ్యాంగంలో పొందు పరచిన చట్టాలు, హక్కులు కనుమరుగు కాకుండా చూసుకోవాలి

అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామక్రిష్ణ

విశాలాంధ్ర - చింతపల్లి : రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గిరిజనుల అభ్యున్నతి కై రాజ్యాంగంలో పొందు పరచిన చట్టాలను, హక్కులను కనుమరుగు కాకుండా చూసుకోవలసిన కనీస బాధ్యత గిరిజన ప్రజా ప్రతినిధులపై ఉందని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోచల రామకృష్ణ అన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ భీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సోమవారం ఆయన తన సహచర ఉపాధ్యాయులతో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అంబేద్కర్ గిరిజనుల అభ్యున్నతి కోసం పొందుపరిచిన చట్టాలను, హక్కులను కనుమరుకు కాకుండా కాపాడుకోవడానికి మన గిరిజన ప్రాంత రాజకీయ నాయకులు చట్టసభల్లో తమ గళాన్ని వినిపించాలన్నారు. ఇప్పటికే జీవో నెంబర్ 3 సుప్రీం



కోర్టు రద్దు చేయబడిందని, దాని కారణంగా గిరిజన ప్రాంతంలో చదువుకున్న యువతకు ఉద్యోగాలు రాకుండా ఖాళీగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ క్రమంలో బోయ వాల్మీకి, బెంతి ఒరియలను, గిరిజన జాబితాలో చేర్చేందుకు పార్లమెంట్లో తీర్మానం చేశారని, అనేక కొత్త తెగలను గిరిజన జాబితాలో కలపటానికి ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని, దీని వల్ల గిరిజనులకు అన్ని రంగాల్లో నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని సమగిరి, ఎర్రవరం ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మిస్తే సుమారు 5000 మంది సర్వం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే 1/70 చట్టం నిర్వీర్యం దశలో ఉందని, దీన్ని పటిష్టం చేసేందుకు గిరిజన రాజకీయ నాయకులు ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఉందన్నారు. గిరిజన చట్టాలు, హక్కుల రక్షణ కోసం ప్రజలు, ఉద్యోగులు, మేధావులు, యువత ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఇందిరా ప్రియాంక, వైద్యురాలు డాక్టర్ లావణ్యలతో కలిసి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రోగులకు రొట్టెలు పంచారు. ఈ కార్యక్రమంలో కేంద్రీకృత ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాగిన రామరాజు పడాల్, అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాగిన పూర్ణ చంద్ర రావు, మాజీ జిల్లా సంయుక్త ప్రధాన కార్యదర్శి గసాడి పద్మనాభం, చింతపల్లి మండల అధ్యక్షుడు గంగరాజు, గిరిజన ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు దేపూరి శశి కుమార్, మాజీ అధ్యక్షులు ముర్ల వెంకటరమణ, జిల్లా కార్యదర్శి కుడుముల వెంకటరమణ, యుటిఎఫ్ మండల అధ్యక్షులు శెట్టి రామకృష్ణ, ప్రధానో పాధ్యాయుల సరమండ వెంకటరమణ, సాగిన జగన్నాథం, వంజరి శ్రీనివాస్, పూజారి నారాయణమూర్తి, సరమండ తిలక్, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర - బెలగాం : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పార్వతీపురం అగ్నిమాపక కేంద్రం అధికారి జి. ప్రభాకరరావు తన సిబ్బందితో మంగళవారం స్థానిక ఆర్టీసీ డిపోలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్యారేజ్ లో డీజిల్, పెట్రోల్, ఇతర లూబ్రికేషన్ ఆయిల్ ఫైర్ జరిగినప్పుడు తీసుకో వలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం బస్టాండ్ లో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి వివిధ అగ్ని ప్రమాదాలు వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ దుర్గ, రవాణా %ఎ% అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

కనీస అక్షర జ్ఞానం పొందాలి : కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో వయోజన విద్యా కార్యక్రమం క్రింద శిక్షణ పొందే వారికి కనీస అక్షర జ్ఞానం ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం క్రింద చదవడం, రాయడం, పుస్తకాలు నిర్వహణ, ప్రయాణ సమయంలో అసౌకర్యానికి గురికాకుండా ఉండటం, ఫోన్ లో వచ్చే సమాచారం అర్థం చేసుకోవడం వంటి కనీస పరిజ్ఞానం ఉండాలన్నారు. ఉల్లాస్ మొదటి దశలో గతంలో 23,944 మంది అక్షరాస్యులు అయ్యారని చెప్పారు. ప్రస్తుత దశలో 25,579 మంది నిరక్షరాస్యుల్ని ఇందులో చేర్చడం జరుగుతుందని ఆయన చెప్పారు. మే 5వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిరక్షరాస్యులకు బోధనా తరగతులు ప్రారంభం అవుతుందని అన్నారు. ఇందులో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులను ముందుగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు డ్వాక్రా సంఘాల సభ్యుల్లో చదువుకున్న వారిని బోధించడానికి వాలంటీర్లుగా వినియోగించాలని ఆయన సూచించారు. ఒకరు పదిమందికి మాత్రమే చెప్పే విధంగా తరగతులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి వైకుంఠ రావు మాట్లాడుతూ ఈనెల 16 నుండి 24వ తేదీ వరకు నిరక్షరాస్యుల సర్వే జరుగుతుందని చెప్పారు. 29వ తేదీన మండల స్థాయిలో మండల పరిషత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, వెలుగు ఏపీ ఎంలతో అవగాహన సమావేశం జరుగుతుందని, మే రెండవ తేదీన గ్రామస్థాయిలో సమావేశం జరుగుతుందని చెప్పారు. బోధనా తరగతులు సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల వరకు జరుగుతుందని ఆయన చెప్పారు. తరగతులు అంగన్వాడీ కేంద్రాలు, సామాజిక భవనాల్లో నిర్వ హించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు కార్యక్రమంలో ఐసిడిఎస్, మెప్మా, పంచాయితీ కార్యదర్శులు, విద్యాశాఖ అధి కారులు, గ్రామ సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ పి కనకదుర్గ, జిల్లా పంచాయతీ అధికారి టి కొండలరావు, సమగ్ర శిక్ష ఏపీసి ఆర్ తేజేశ్వరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యజీవ ఆశీర్వాద పండగలో పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి

విశాలాంధ్ర - కురుపాం : మండలంలోని గొటి వాడలో మంగళవారం జరిగిన నిత్య జీవ ఆశీర్వాద పండగలో మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి దూత యేసుక్రీస్తు మార్గంలో పయనిస్తూ సన్మార్గంలో నడవాలని నిత్యజీవ ఆశీర్వాద పండగలకు వచ్చిన క్రైస్తవ సోదరులకు ఆమె పిలుపునిచ్చారు. మతం అనేది మనసుకు సంబంధించినది కానీ మనిషికి కాదని అందరూ సోదర భావంతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పిటిసి సుజాత, జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ నిసార్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాటుసారాతో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ కేసు నమోదు

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గుమ్మ పంచాయతీ చాప రాయి గూడ గ్రామానికి చెందిన బిడ్డిక సోని నుండి 30లీటర్ల నాటుసారా ,కురుపాం కి చెందిన కలప రాజేష్ నుండి పది లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ పి.శ్రీ నివాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా నాటుసారా తయారీ ,విక్రయాలు ఎవరైనా చేపడితే సంబంధించిన వ్యక్తులు పై ఎక్సైజ్ శాఖ నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - కురుపాం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు పై ఎస్ ఐ పి.నారాయణరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిబంధనలు వివరించి, ట్రాఫిక్ కంట్రోల్ విధానాన్ని వివరించారు. మోటార్ వెహికల్ చట్టంలో నియ మాలను, వాహనదారులు, ప్రజలు పాటించాల్సిన నియ మాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మే 1 నుండి వేసవి క్రీడా శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వచ్చే నెల 1 నుండి 31వ తేదీ వరకు వివిధ క్రీడాంశాలలో వేసవి శిక్షణా తరగతులు నిర్వ హించడానికి ఏర్పాట్లు చేస్తు న్నామని జిల్లా క్రీడా అభి వృద్ధి సాధికార అధికారి యస్.వెంకటేశ్వర రావు మంగళవారం తెలిపారు. 8 నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలు అర్హులని పేర్కొన్నారు. జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు, స్కూల్ ఆటల విభాగానికి సంబంధించిన శిక్షకులు, క్రీడాంశాలలో, వేదికలకు సంబంధించి ప్రతిపాదనలు శాప్ ఆమోదంకు పంపి చామని అన్నారు. 17న క్రీడా సంఘాలతో సమావేశంతోపాటు శిక్షకుల నియామకంపై ఈ నెల 17న మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా క్రీడల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని, జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధులతో సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

మలేరియా డెంగ్యూ ప్రాణాంతక వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే మత్స్యలింగం పిలుపు

విశాలాంధ్ర - అరకులోయ : ఈ వేసవి సీజన్లో ప్రబలే మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేగం మత్స్య లింగం పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మాదగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రవ్వలగూడ గ్రామంలో మొదటి విడత మలేరియా పిచికారీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వాతావరణ పరిస్థితులు చాలా భిన్నంగా ఉంటాయని, వేసవికాలంలో కూడా వానలు కురుస్తూ నీటి నిల్వలు పెరిగిపోతాయని ఆయన తెలియజేశారు. నీటి నిల్వలు పేరుకుపోవడం వలన దోమల బెడద కూడా ఎక్కువ అవుతుందని దీనివలన మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబల ప్రమాదం ఉందని ఆయన అన్నారు. దోమల నివారణ మన చేతుల్లోనే ఉందని మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ఆవరణలో, పెరట్లో, డాబాలపై నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు చూసుకుంటే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు తరిమి కొట్టవచ్చు అన్నారు. ప్రభుత్వం తమ ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదగడ పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ కమల, విశాఖ ఎస్టీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు కమిడి అశోక్, దుమ్మిరి గూడ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పరశురాం, పెదలబుడు మేజర్ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పల్లాంగి విజయకుమార్, డిఎంఓ తులసిరామ్, ఏఎంఓ సత్యం, పీహెచ్సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

మండల కేంద్రంలో తాగునీరు, చెత్త సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - కొయ్యూరు : మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో ప్రజలు ప్రధానంగా ఎదురుకొంటున్న తాగునీరు, డంపింగ్ (చెత్త తొలగింపు) యార్డ్ సమస్యలను పరిష్కరించాలని మండల జనసేన పార్టీ అధ్యక్షులు గూడెం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి శేఖరావు, సుధీర్ బాబులు ఎండిఓ ఎస్ఐవి ప్రసాద్ ను కోరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడీవోను కలిసి మండల కేంద్రంలో తాగునీటి ఇబ్బంది ఉన్న పరిస్థితిని తెలియజేశారు. వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందున ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో నీటి సరఫరాకు లేక చాలా కష్టంగా మారిన నేపథ్యంలో తక్షణమే ఆ సమస్య పరిష్కరించాలని కోరారు. ఇక్కడ పాత వాటర్ ట్యాంక్ నుంచి నీరు అందించేలా చేసి అదనంగా గ్రామంలో మరొక కొత్త ట్యాంక్ నిర్మించాలని కోరారు. అల్లూరి పార్క్ వద్ద ఉన్న చెత్తను తరలించే పరిస్థితి మార్గం చూపి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని, అన్ని మౌలిక సదుపాయాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని వీరు ఎంపిడీవో ప్రసాద్ కు తెలియజేశారు. వినతి సమస్యలపై ఉన్నతాధికారులకు తెలిపి పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకుంటానని ఎంపిడీవో తెలిపారు.

పాఠశాల కాంపౌండ్ వాల్స్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

విశాలాంధ్ర - కురుపాం : మండలం లోని పెదగొత్తిలి పంచాయతీ పరిధిలోని కొలిసగూడ, ఆదికదొరిడి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన స్కూలు కాంపౌండ్ వాల్స్ ను మంగళ వారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో విద్యా వ్యవస్థకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అనంతరం పెదగొత్తిలి పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ తాడంగి లోకనాథం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకుని వినతులను స్వీకరించారు. వినతులు పరిశీలించి సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామ మహిళా మండల సభ్యులు ఎమ్మెల్యే చిరునవ్వుతో చేరారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు కలిసేటి కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోల రంజిత్ కుమార్, స్థానిక సర్పంచ్ తాడంగి లోకనాథం, ఎంపీటీసీ రమణమూర్తి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అధ్యాకుల నరేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు రంజిత్ కుమార్ నాయక్, మాజీ సర్పంచ్ బి.అనసూయ, మాజీ ఎంపిటిసి ఎన్ పద్మావతి, నాయకులు సింహాచలం విశ్వవ కుమార్ ఆనందరావు, శంకర్, రామకృష్ణ, ఎండీవో ఉమామహేశ్వరి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆశ వర్కర్లు, సి.హెచ్.డబ్ల్యులకు వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర - బెలగాం : ఆశ వర్కర్లకు సి.హెచ్.డబ్ల్యులకు వేతనాలు పెం చాలని, ఉద్యంద జీవోలను అమలు చేయా లని ఆశ వర్కర్స్, సి.హెచ్.డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కె.భరతలక్ష్మి అన్నారు. ఈ మేరకు ఏపి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. గౌరి అధ్యక్షతన మంగళవారం జరిగిన సదస్సులో రాష్ట్ర నాయకురాలు భరతలక్ష్మి మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం) ఏర్పడి 20 సంవత్సరాలయిందని ఈ సందర్భంగా అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాడి సాధించామని, ప్రధానంగా ఒకప్పుడు ఆశా వర్కర్లకు పనికి తగ్గ పారితోషకం నుండి పదివేల రూపాయలు వేతనం సాధించామని కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు 400 నుండి 4 వేల రూపాయలు వేతనం సాధించామని ఆశ వర్కర్లకు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనం అమలు కావడం లేదన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా రిటైర్మెంట్ బెనిఫిట్ (గ్రాట్యూటీ యూనిఫామ్ లాంటివి ఆశ వర్కర్లకు సాధించామని, సి.హెచ్.డబ్ల్యులను ఆశలుగా గుర్తించాలని యూనిఫామ్ ఇవ్వాలని 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఈఎస్ఐ ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యం కల్పించాలని సెలవులు, క్యాజువల్ సెలవులు మెడికల్ లీవ్ ఇవ్వాలని ఆశ వర్కర్ల సమస్యలు సి.హెచ్.డబ్ల్యు సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో జరుగు పోరాటంలో అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షులు, కార్యదర్శి శివాని, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు డి. రమణారావు, వై. మన్మధరావు, లక్ష్మి, గంగాభవాని, రాజేశ్వరి, మాలతి, లక్ష్మి, భూలక్ష్మి, సిఐటియు నాయకులు వివి రమణ, ఎన్.వై నాయుడు, సూరిబాబు, జి. వెంకట రమణ, సాంబమూర్తి ఆర్థిక సంఘంలో ఆశలు, సి.హెచ్.డబ్ల్యులు పాల్గొన్నారు.

బస్సుకు త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

విశాలాంధ్ర - సీతంపేట : జీకేవీధి మండలం దారకొండ గుమ్మిరేవుల రహదారిలో మంగళ వారం సర్వీసుపట్నం డిపో బస్సుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. మంగళవారం దారా లమ్మ ఘాట్ రోడ్డులో మధ్యాహ్నం సమయంలో రెండు గంటల పాటు భారీ వర్షం పడింది. దీంతో కొండల్లో కురిసిన వర్షం నీరు అంతా మదిమళ్లు గెడ్డలో చేరి మదిమళ్లు వంతెన వద్ద ఉధృతంగా ప్రవహించింది. అదే సమయంలో నర్సీపట్నం గుమ్మిరేవుల బస్సు మదిమళ్ల వంతెన అప్రోచ్ ఎక్కుతుండగా వర్షానికి వంతెన అప్రోచ్ బురదమయమై బస్సు వెనక్కి పైకి ఎక్కలేక బురదలో జారుకుంటూ వెనక్కి వచ్చేసింది. బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెనుప్రమాదం తప్పింది. దీంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

బురద నీరు పోయింది... మంచి నీరు వచ్చింది

కలెక్టర్ చొరవతో బోరు ఏర్పాటు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలోని గంగాపురం పంచాయతీ తొత్తడు వలస గిరిజనుల బురద నీరు సమస్య పరిష్కారమై మంచినీటి కోసం నూతనంగా బోర్ ఏర్పాటు చేశారు. ఇటీవల గ్రామంలో నెలకొన్న బురదనీరు సమస్యను సిపిఎం పార్టీ నాయకులు రాయితో కలిసి గ్రీవెన్స్ సెల్ లో గిరిజనులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కలెక్టర్ శ్యాం ప్రసాద్ తక్షణమే గ్రామంలో బోరు ఏర్పాటు చేసి మంచినీటిని గిరిజనులకు అందేలా చూ డాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో స్పందించిన ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు సర్పంచ్ అధ్యక్షతన బోర్ ఏర్పాటు చేశారు. మంగళవారం ఈ పనులు పూర్తి చేశారు. కలెక్టర్ చొరవతో మంచినీటి సమస్య తమకు తీరిందని ఈ సందర్భంగా గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు.

అగ్నిమాపక వారోత్సవాల పోస్టరు ఆవిష్కరణ

విశాలాంధ్ర - సీతంపేట : అగ్నిమాపక శాఖ కరపత్రాలు మరియు బ్యానర్లను ఆవిష్కరించిన ఐ.టి.డి.ఎ. పి.వో యశ్వంత్ కుమార్ రెడ్డి సబ్ కలెక్టర్, ఫైర్ కాల్స్, అగ్ని ప్రమాదాలు పై ఎన్ సిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో పాలకొండ అగ్నిమాపక అధికారి జామి. సర్వేశ్వరరావు మరియు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, ఫలిపల్లి భారతి ఇంటర్నేషనల్ పాం శాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, స్కౌట్స్ మరియు గైడ్స్, గ్లోబల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ గేదెల. సంతోష్ కుమార్, స్కౌట్ మాస్టర్ ఆర్.క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ గ్రేడ్ టీచర్ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - పార్వతీపురం : సెకండ్ గ్రేడ్ టీచర్ పరీక్షల అర్హత శిక్షణకు ఎస్.సి. ఎస్టీ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి ఈ.అప్పన్న తెలిపారు. ఈ.డబ్ల్యు.ఎస్ కేటగిరీ ఉత్తీర్ణులై, సెకండ్ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ పరీక్షకు అర్హులైన స్థానికులైన వెనుకబడిన తరగతుల మరియు ఆర్థికంగా వెనకబడిన తరగతుల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులకు ఆన్లైన్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పంచాయతీ కార్యదర్శులు రమణ, శ్రీనివాసరావు

విశాలాంధ్ర - కొయ్యూరు : వాతావరణంలో వస్తున్న మార్పులు, వేసవి వేడిమి తో పాటు ప్లాస్టిక్ వాడకం నేపథ్యంలో తరుచుగా ప్రబలే డీహైడ్రాల్, సాధారణ వ్యాధులపట్ల గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కార్యదర్శులు రమణ శ్రీనివాసరావులు అన్నారు. కొయ్యూరు మండలం పేద మాకవారం చింతలపూడి పంచాయితీలో మంగళవారం సర్పంచ్ సెగ్గే సూరిబాబు సెగ్గే రమాదేవి అధ్యక్షతన కార్యదర్శి పల్లి రమణ శ్రీనివాస రావులు ఈ విధాలు తొలి గ్రామ సభ నిర్వహించారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని 2025-26 సంవత్సరంలో గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల నిర్వహణ, ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి హామీ తో ఫారం పాండ్స్ పనులు, నీటి సరఫరా తదితర వాటిపై గ్రామ సభలో సమీక్షించారు. అనంతరం శివారు గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, ఉపాధి పనుల నిర్వహణ పై ప్రజలు తెలిపారు. గ్రామాల్లో ఇళ్ళు నిర్మించుకునేందుకు స్థలాలు కేటాయించాలని, గృహాలు మంజూరు, సర్వే చేసి ఇవ్వాలని కోరారు. అంబేద్కర్ జయంతి తో ప్రారంభమైన తొలి గ్రామ సభలో ప్రధానంగా ప్రజలు ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని, తద్వారా ప్రబలే డీహైడ్రాల్, సాధారణ వ్యాధులతో ప్రాణాలకు ముప్పు కలుగుతున్నందున వాటిని నిషేధించాలని కార్యదర్శి రమణ శ్రీనివాస రావులు తెలిపారు. సీజనల్ గా ప్రబలే వ్యాధుల పట్ల ఎప్పటికీ కప్పుడు పరిసరాలలో పరిశుభ్రత పాటించడం ద్వారా నయం చేసుకోవాలని తెలిపారు. మాదు నెలలుగా ఉపాధి పనులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పేమెంట్ తక్షణమే విడుదల చేసి అందించాలని పలువురు కోరారు. గ్రామ సభలో పలు పార్టీల నాయకులు ఆయా పంచాయతీల పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు వైద్య శాఖ సిబ్బంది సర్వే సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాగు నీటి పథకాల క్లోరినేషన్ జరగాలి

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా విస్తృత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. వివిధ పత్రికల్లో తాగునీటి సమస్యపై వచ్చిన వార్తల పై జిల్లా కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా అధికారులు స్పష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి పథకాలను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని, తాగు నీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. తాగునీటి పథకాలను మెట్లు లేకపోతే తక్షణం మెట్లు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. తాగునీటి సమస్య ఏర్పడినప్పుడు వెంటనే పనులు చేపట్టాలని ఆయన అన్నారు. జిల్లా పరిషత్ నిధులు మంజూరు కానుందని ఆయన పేర్కొన్నారు. పార్వతీపురం, సాలూరు మున్సిపాలిటీలు, వీరఘట్టం, సీతంపేట తదితర మండలాల నుండి తాగునీటి సమస్యపై వచ్చిన వార్తలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వేసవి దృష్ట్యా చలివేంద్రాలను అన్ని చోట్ల ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పునరుద్ఘాటించారు. శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశంలో అధికారి రాజు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా నుండి అందిన 50 లక్షల రూపాయల ప్రతిపాదనలు త్వరలో మంజూరుకు చర్యలు చేపడుతున్నారు. సాలూరు, పార్వతీపురం మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్య ప్రస్తుతానికి లేదని, ఎప్పటికప్పుడు వాటిపై దృష్టి సారించి చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణ నెట్వర్క్ అధికారి ఓ. ప్రభాకర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి టి కొండలరావు పాల్గొన్నారు.

గర్భిణీలకు తనిఖీలు, పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - వీరఘట్టం : సీతంపేట ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పనసర గ్రామీణ ప్రాంత గర్భిణీ స్త్రీలకు, పాలకొండ ఏరియా ఆసుపత్రి డాక్టర్ రౌతు భారతి మరియు వీరఘట్టం పీహెచ్సీ డాక్టర్ బొడ్డేపల్లి ప్రదీప్ కుమార్ తనిఖీ చేశారు, గర్భిణీ స్త్రీలందరికి డ్రై ఫ్రూట్, నువ్వు ఉండలు పౌష్టికాహారం శ్రీ గురజాడ విద్యాసంస్థల అధినేత జీవి స్వామి నాయుడు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వితరణ చేశారు, ఈ కార్యక్రమంలో వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది మరియు శ్రీ సత్య సాయి నిత్య అన్నపూర్ణ సేవా సంస్థ కమిటీ సభ్యులు, వీరఘట్టం సాయి భక్తులు పాల్గొన్నారు.

వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - కొమరాడ : ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శెట్టి శ్యామల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడానికి అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటలకు కావున్నప్పటికీ వైసీపీ వర్గానికి చెందిన ఎంపీటీసీ అభ్యర్థులు పూర్తి స్థాయిలో సమావేశానికి హాజరు కాలేదు. దీంతో సమావేశం నిర్వహించడానికి కోరం సభ్యులు తక్కువగా మీటింగ్ సమావేశంలో పాల్గొనలేనే సమావేశంలో జరిగే తీర్మానాలు చెల్లవు వీలుంటుంది. కొంత మంది వైసీపీ పార్టీకి చెందిన ఎంపిటీసీ సభ్యులు సమావేశానికి హాజరు కాకపోవడంతో ఇంతలోనే టీడీపీ ఎంపిటీసీ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. దీంతో సమావేశానికి అవసరమైన ఎంపిటిసి కోరం సభ్యులు ఉండడంతో ఎంపీపీ శెట్టి శ్యామల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని వివిధ శాఖ అధికారులు ఇటీవల జరిగిన అభివృద్ధి పనులు పై నివేదికలు చదివి ప్రజాప్రతినిధులకు తెలిపిన సమస్యలను తెలుసుకున్నారు. మండల ఇంజనీరింగ్ అధికారి రజత్ ఇటీవల మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు పనులు వివరాలను వెల్లడించారు. ఇదే సమయంలో విశ్రాంతం ఎంపిటిసి సభ్యులు దేవకోటి వెంకట నాయుడు సమావేశంలో లేచి గత సర్వసభ్య సమావేశంలో టిడిపి ఎంపీటీసీ సభ్యులకు మండల పరిషత్ నుంచి ఎంపీపీ వారు నిధులు కేటా ఇస్తామని చెప్పారు కానీ నేటికీ నిధులు తమకు కేటాయించకపోవడం పై ప్రశ్నించారు. దీంతో ఎంపీపీ శ్యామల స్టేజ్ మీద నుంచి లేచి ప్రస్తుత ప్రభుత్వంలో ఇస్తున్న గౌరవ వేతనం తప్పా ఇంకా నిధులు మీరు అడగడం అనేది ఏంటి అని ఆమె ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులకు కాకి తమ సభ్యులకు ఎవరికీ కనీసం చెప్పకుండా కనీసం తమవాయికి అవకాశం ఇవ్వ కుండా చేయడం సమంజసం కాదని ప్రశ్నించారు. ఇంతలో టిడిపి ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి రాకపోతే అసలు సమావేశమే జరిగి ఉండేది కాదని మండలాన్ని అభివృద్ధి చేసుకునే విధంగా కలిసిమెలిసి పనిచేసుకోవాలని వెంకటనాయుడు అన్నారు. టిడిపి 2014 నుంచి 19 వరకు చేపట్టిన ఇల్లు నిర్మాణాలకు పెండింగ్ బిల్లులు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇవ్వకపోవడానికి గత వైసిపి ప్రభుత్వంలో చేసిన ఇల్లు నిర్మాణాలకు బిల్లులు చెల్లిస్తూ ఆదనంగా ఇల్లు నిర్మాణాలకు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ .50 వేల నుంచి లక్ష రూపాయల వరకు అదనంగా ఇవ్వడం కూటమి ప్రభుత్వం గొప్పతనం అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీ పార్టీకే చెల్లుతుందని ఇది పార్టీ మధ్య సభ్యుల మధ్య వాగ్వాదాలు జరిగాయి అనంతరం వివిధ శాఖ అధికారులు జరిగిన అభివృద్ధి సమస్యలపై నివేదిక చదివి వినిపిస్తుండగా గ్రామీణ సభ్యులు పలు ఆయా గ్రామాల్లో అవసరమైన సేవలు సదుపాయాలు సమస్యలపై అధికారులకు సభ్యులు వివరించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ మండలాన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకునే విధంగా అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసుకొని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. అనంతరం డిపార్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ జి. హేమలత మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో చేపట్టిన రీసర్వే లో జరిగిన తప్పిదాలను సరిచేసుకునేందుకు చేపట్టిన వినతిస్వీకరణ కార్యక్రమంలో వచ్చిన వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రెవిన్యూలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు ద్వారపురెడ్డి లక్ష్మి, వైస్ ఎంపీపీ కె. అన్నపూర్ణ సర్పంచులు కోడి తిరుపతిరావు గొర్ల లక్ష్మణరావు మండల స్థాయి అధికారులు వ్యవసాయ అధికారి పి శంకర్రావు వెలుగు ఏపిఎం పి సురేష్ బాబు గృహ నిర్మాణ ఏఈ డి రాములు ఐసిడిఎస్ పిఓ జి సుగుణ కుమారి ఎంఈఓ టు చిన్న తిరుపతి రావు వైద్యాధికారి డాక్టర్ శ్యామల్ ఐటిడిఏ ఏఈ గోపి నాయుడు ఆర్ అండ్ బి జేఈ రాజేంద్ర ఏపిఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

కందుకూరి పురస్కారానికి వాసు మాస్టారు ఎంపిక

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : కందుకూరి వీరేశలింగం పంతులు పేరు మీద నెలకొల్పిన కందుకూరి పురస్కారానికి జిల్లాకు చెందిన రౌతు వాసుదేవరావు మాస్టారు ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆయనకు ఉత్తర్వులు అందాయి. కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థలం పురస్కారానికి రాష్ట్రస్థాయిలో ముగ్గురిని ఎంపిక చేసిన ప్రభుత్వం జిల్లాస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాల నుండి 107 మందిని ఎంపిక చేశారు. ఇందులో మన్యం జిల్లా నుండి ముగ్గురిని మాత్రమే ఎంపిక చేశారు. వారిలో వాసుదేవరావు మాస్టారు, కె. మంగాపతి, పుల్లల వెంకట రమణలు ఉన్నారు. రాష్ట్రస్థాయి నుండి ఎంపికైన ముగ్గురికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు, ప్రశంసాపత్రం ఇవ్వనుండగా జిల్లాస్థాయిలో ఎంపికైన వారికి పదివేల రూపాయలు ప్రశంసాపత్రం ఇవ్వనున్నారు. బుధవారం సాయంత్రం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర టీవీ మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హిమాన్షు శుక్ల ఈ అవార్డుకు ఎంపికైన వారికి లేఖలు పంపినారు. దీనిపై అవార్డుకు ఎంపికైన వాసుదేవరావు మాస్టారు మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

ప్రోటోకాల్ పాటించండి... కమిషనర్ పై మండిపడ్డ చైర్ పర్సన్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పాలకవర్గ ప్రోటోకాల్ ను పాటించే విధంగా వ్యవహరించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఇందుపూరి గున్నేశ్వరావు హెచ్చ రించారు. మంగళవారం చైర్మన్ ఛాంబర్ లో మున్సిపాలిటీలో జరుగుతున్న పలు అంశాలపై కమిషనర్ తో వారు చర్చించారు. ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా వార్షికోత్సవ సందర్భంగా ఒక పత్రికకు మున్సిపాలిటీ కమిషనర్ ప్రకటన ఇచ్చిన ప్రకటనలో మున్సిపల్ చైర్ పర్సన్ ఫోటో లేకపోవడంతో పాటు, మున్సిపాలిటీ లో ఏర్పాటు చేసిన పలు ఫ్లెక్సీలలో కూడా చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఫోటోలు పెట్టకుండా ప్రోటోకాల్ పాటించక పోవడం ఎంతవరకు సమంజసమని, అలాగే మున్సిపల్ బడ్జెట్ పైన, సిబ్బంది పైన మీరు వ్యవహరిస్తున్న తీరు మా దృష్టికి వచ్చిందని ఇకమీదట అలా వ్యవహరిస్తే సహించేదిలేదని, వైస్ చైర్మన్ గున్నేశ్వరరావు మండిపడ్డారు. పాలకవర్గం, చైర్ పర్సన్ అనుమతి లేకుండా ఈ మధ్యకాలంలో పలుమార్లు ఆదేశాలు జారీ చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఏప్రిల్ నెల గడుస్తున్నప్పటికీ ఇంతవరకు బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయకపోవడానికి గల కారణాలు ఏమిటని త్వరలోనే బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయాలని చైర్ పర్సన్ కమిషనర్ ను ఆదేశించారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్‌గా పీఎస్ఆర్ నాయుడు

విశాలాంధ్ర - బలిజిపేట : మండలం పదమాయవలస గ్రామానికి చెందిన చెందిన పోరాణ శ్రీరామ చంద్రినాయుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్గా పిఎస్సార్ నాయుడు కు హెూదా కల్పించినందుకు బలిజిపేట మండల బీసీ నాయకులు పాలవలస మురళీకృష్ణ వెలిది సాయి రాము తప్పిట ప్రసా దు జి పకీరు నాయుడు కిల్లాడ శ్రీరామమూర్తి తదితర బీసీ నాయకులు హర్షము వ్యక్తం చేశారు ఈయన 1995 నుండి అనేక సేవా కార్యక్రమాలు చేసినందుకు 1985 నుండి ఎస్ ఎఫ్ఐఎస్ ఎస్ఎస్ సంఘాలలో అనేక కార్యక్రమాలు ముందు ఉంది ఎస్సీ ఎస్టీ బీసీ అణగారిన కుటుంబాల విద్యార్థులకు సహాయము చేయుటములో ముందు ఉంటారని మరియు అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారని బీసీ నాయకులు తెలిపారు.

ప్రముఖ కథా రచయిత గంటేడను సత్కరించిన దళాయిపేట గ్రామస్తులు

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రముఖ కథారచయిత,కవి, విమర్శకులు గంటేడ గౌరునాయుడును స్వగ్రామం దళాయిపేటలో అంబేద్కర్ జయంతి నాడు ఘనంగా సత్కరించారు. పార్వతీపురం మన్యంజిల్లాలోని కొమరాడ మండలం, దళాయిపేటగ్రామానికి చెందిన గంటేడ గౌరునాయుడు కథ, కవిత్వం, పాట, పద్యం, విమర్శ ఇలాఅన్నింటిలో తనదైన శైలిలో సమర్థవంతంగా నిర్వహించగలిగినవ్యక్తిగా ఉత్తరాంధ్రలోనే గాక రెండుతెలుగు రాష్ట్రాల్లో, యావత్ భారతదేశంలో మంచిపేరు సంపాదించడం తమ గ్రామానికే గర్వకారణమని కొనియాడారు. ఆయన రాసిన పాడుదమా స్వేచ్ఛా గీతం దేశవ్యాప్తంగా ఎంతో పేరుగాం చిందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం కేంద్రంలో స్నేహ కళాసాహితీ సంస్థను స్థాపించి ఎంతోమంది కథకులను, కవులను తీర్చిదిద్దిన ఘనతకూడా ఆయనకే దక్కు తుందన్నారు. గిరిజన సంక్షేమశాఖలో తెలుగు ఉపాధ్యాయునిగా 30ఏళ్ళు సేవలు అందించి ఎంతోమంది విద్యార్థులను ఉత్తమవిద్యార్థులుగా, కళాకారులుగా తీర్చిదిద్దారని, విశ్రాంతి జీవితం పార్వతీపురం మన్యంజిల్లా కేంద్రంలో గడుపుతూ సాహితీ సేవలో అందరికీ ఆదర్శంగా ఉంటు న్నారన్నారు. గౌరు నాయుడు మాస్టారు రాసిన ఏటిపాటలు, పాడుదమా స్వేచ్ఛా గీతం, కళింగోర, నాగేటి చాలుకు నమస్కారం, గీతాంజలి, ప్రియ భారత జనని, నదిని దానం చేశాక, నాగలి దీర్ఘ కవిత, ఒకరాత్రి- రెండు స్వప్నాలు, గీత, ఎగిరిపోతున్న పిట్టల కోసం, మనసు పలికే గజల్లు, అలలు సవ్వడి పద్యాలు, అన్నమాట, మట్టి గోస, గంటేడ గౌరునాయుడు సాహిత్యం, నాగవల్లి నడకలు ఇలా ఎన్నో రచనలు చేశారన్నారు. గౌరు నాయుడు ఎన్నో సాహితీ పురస్కారాలు అందుకున్నారు. చాసో స్ఫూర్తి సాహిత్య పురస్కారం, జేష్ఠ లిటరసీ అవార్డు, ఎస్ బి ఎస్ ఆర్ కళాపీఠం సాహిత్య పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయం ధర్మనిధి పురస్కారం, విశాల సాహితీ పురస్కారం, అధికార భాషా సంఘం తెలుగు వికాసం పురస్కారం, గురజాడ సాహితీ పురస్కారం, తెలుగు విశ్వ విద్యాలయం ఉత్తమ కథా పురస్కారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం, తాపీ ధర్మారావు జీవిత సాఫల్య పురస్కారం, తెలుగు భాషా దినోత్సవం గిడుగు పురస్కారం ఇలా ఎన్నో పురస్కారాలు ,అవార్డులు, ప్రశంసలు,అభినందనలు అందుకున్న రచయిత గంటేడ అని తెలిపారు.కథలకు గుడి కట్టిన కథా దీపధారి, కథ కోసమే జీవించిన కథపద సంచారి కాళీపట్నం రామారావు మాస్టారు అడుగుజాడల్లో నడుస్తూ, సాహితీ ప్రపంచంలోనే గాక స్నేహప్రపంచంలో అగ్రస్థానం ఇచ్చిన సోదరుడు పట్టాడ అప్పాలనాయుడు తదితర సాహితీ ప్రముఖుల సహకారంతో ముందుకు సాగుతు న్నారన్నారు. తనసాహిత్యాన్ని పదిమందికి తెలియ చేయడంలోను, నేర్పడంలోనూ గౌరునాయుడు ముందంజలో ఉంటున్నారన్నారు. గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈసత్కారం మరువలేనని గౌరునాయుడన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొంగాడ రాము ఎంపీటీసీ సురేష్, గ్రామ పెద్దలు గౌరీ శంకరరావు, గున్నము నాయుడు, కృష్ణమూర్తి నాయుడు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పద్మాపురం పంచాయతీలో విద్యుత్ దీపాల నిర్వహణ శూన్యం

విశాలాంధ్ర - అరకులోయ : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలోని ఎండపల్లి వలస గ్రామంలో విద్యుత్ దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారి ప్రజలకు తీవ్ర అగచాట్లకు గురిచేస్తుంది. ఎండపల్లి వలస గ్రామం లో అనేక ప్రాంతాల్లో విద్యుత్ వీధి దీపాలు వెలగకపోవడంతో ఆయా వీధుల ప్రజలు అనేక అగచాట్లు పడుతున్నారు. ప్రధానంగా మేజర్ పంచాయతీ చెందిన వార్డు మెంబర్ షేక్ యాసిన్ కి సంబంధించిన వీధిలోనే గత నాలుగు నెలలుగా పైగా విద్యుత్ దీపాలు వెలగక పోవడాన్ని విచారకరంగా పేర్కొనవచ్చు. మేజర్ పంచాయతీ నిర్వాహకులు మాత్రం నిర్వహణ నిధులను ఎప్పటికప్పుడు మారుస్తూ రికార్డులో లెక్కలు చూపిస్తూ ఎటువంటి పనులు చేపట్ట కుండా నిధులు స్వాహ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా గత కొద్ది నెలల క్రితం నిర్వహణ నిమిత్తం 7 లక్షల రూపా యల నిధులు డ్రా చేసిన పంచాయతీ నిర్వాకులు తాజాగా మరో 10 లక్షల రూపాయలు బిల్లులు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పంచాయతీ నిర్వాణ కోసం వీధి విద్యుత్ దీపాలు ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు సరఫరా చేస్తున్నట్లు నమ్మ బలుకుతున్న పంచాయతీ నిర్వాకులు వీధులలో వీధి విద్యుత్ దీపాలు వెలిగించడంలో ఎందుకు విఫలమవుతున్నారని ప్రజలు మండి పడుతున్నారు. వాస్తవానికి సాయి ట్రేడర్స్ సంస్థ పేరుతో లక్షలాది రూపాయలు బిల్లులు మార్చు కుంటున్న పంచాయతీ నిర్వాకులు సాయి ట్రేడర్స్ సంస్థ ఎక్కడ ఉందో తేల్చి చెప్పాలని పంచాయతీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సాయి ట్రేడర్స్ సంస్థ ఓ బోగస్ సంస్థ అని ఆ సంస్థకు ఎటువంటి కార్యకలాపాలు లేనే లేవని అయితే బిల్లులు మాత్రం మార్చుకోవడం కోసం సాయి ట్రేడర్స్ అనే సంస్థను ఈ పంచాయతీ నిర్వాహకులే ప్రత్యేకంగా సృష్టించి ఎప్పటికప్పుడు నిధులు మార్చుకుంటూ బిల్లులు స్వా చేస్తూ పంచాయితీని అదా పాతాళనికి తొక్కుతున్నారని పంచాయతీ ప్రజలు గగ్గులు పెడుతున్నారు. ఇలా ఉండగా ఎండపల్లివలస గ్రామంలోని శాంతా మని తల్లి దేవి గుడి ఎదురుగా ఉన్న వీధిలో నివాసం ఉంటున్న పంచాయతీ వార్డు మెంబర్ షేక్ యాసిన్ కూడా తన అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తపరిచారు. ఒక వార్డ్ మెంబర్ అయిన తమ వీధిలోనే నాలుగు నెలలకు పైగా విద్యుత్ వీధి వెలగక అంధకారంలో మగ్గుతు న్నామని ఇక ఇతర వీధుల సంగతి చెప్పనక్కర్లేదని ఆయన అంటున్నారు. ఒక వార్డ్ మెంబర్ వీదికే వీధి వీధి దీపాలు లేకపోతే పంచాయతీ పరిధిలో ఇంకా ఎక్కడ విద్యుత్ వీధి దీపాలు ఉంటాయని ఆయన అంటున్నారు. పంచాయతీ పాలకవర్గ సమా వేశాలలో ప్రశ్నిద్దాం అనుకుంటే సమావేశాలు కూడా ఎప్పుడు నిర్వహిస్తున్నారు ఎప్పుడు నిర్వహించడం లేదు తెలియడం లేదని ఆయన గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి తక్షణమే స్పందించి పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలో జరుగుతున్న నిధులు దుర్వినియోగం, నిర్వహణ లోపం, నిర్వాకుల నిర్లక్ష్యం పై తక్షణమే విచారణ జరిపించి తగు చర్యలు చేపట్టాలని పంచాయతీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుని మర్యాద పూర్వకంగా కలిసిన జి.కే వీధి చింతపల్లి మండలాల నాయకులు

విశాలాంధ్ర - జీకే విధి : పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజుని చింతపల్లి మండల జడ్పీటీసీ పోతురాజు బాలయ్య, జి.కే వీధి మండలం ఎంపీపీ బోయిన కుమారి, మండల పార్టీ అధ్యక్షులు, మరియు సర్పంచులు ఎంపీటీసీలు పలువురు నాయకులు ఎమ్మెల్యే ను కలిసి మండలంలో ఉన్న పలు సమస్యలు గురించి చర్చించి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గూడెం మండలం వైస్ ఎంపీపీ లోతదేముడు దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి, లక్కవరపుపేట ఎంపీటీసీ ముట్టడం సత్యనారాయణ, రింతాడ ఎంపిటిసి ఈశ్వరమ్మ ,గుడెం ఎంపిటిసి రాజులమ్మ, లక్కవరపు పేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, సంకడ సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మమ్మ, మాజీ జెడ్పిటిసి మచ్చల మత్స్యరాజు సీనియర్ నాయకులు కంకిపాటి రామారావు పాడేరు నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కంకిపాటి రామారావు, నియోజకవర్గ యువజన అధ్యక్షులు లమ్మసింగి రమేష్,నాయకులు కంకపాటి నారాయణ శ్రీరాములు మావురు రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటినీ పిచికారి చేయాలి

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : ఎంపిక చేసిన గ్రామాలలో మలేరియా నివారణ మందును పిచికారి చేయాలని, ప్రతి ఇంటి బయటే కాకుండా ఇంటి లోపల కూడా పిచికారి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మలేరియా విభాగం అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ దగ్గర గల కుమ్మరిపుట్టులో మలేరియా నివారణకు దోమల మందు పిచికారి కార్యక్రమాన్ని లాంచనగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒక ఇంటిలోకి ప్రవేశించి ఆ ఇంట్లో నిత్యావసరాలు, వంట పాత్రలపై దగ్గరు0డి పరదాలు కప్పించి ఇంటిలో దోమల మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల 311 సచివాలయాల ప్రాంతాలలోని 2,086 ఎంపిక చేసిన గ్రామాలలో 5.16 లక్షల జనాభా లక్ష్యంగా పిచికారి కార్యక్రమం మొదటి దశను రెండు నెలలలో పూర్తి చేయాలని ఆదేశించారు. తదుపరి రెండవ దశ కార్యక్రమాన్ని జూలై ఒకటవ తేదీ నుండి చేపట్టాలన్నారు. మొదటిరోజైన మంగళవారం 33 గ్రామాలలో పిచికారి లక్ష్యం కాగా ఇప్పటి వరకు 21 గ్రామాలలో పూర్తి చేయడం జరిగిందని డి.ఎం.ఓ తులసి కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎ0ఓ తులసి, డిఎంహెచ్ఓ డా. జమాల్ బాష, మలేరియా విభాగం సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

విశాలాంధ్ర - హుకుంపేట : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు లేక ఖాళీ కుర్చీలు దర్శనం అనే శిరీష ఓ పత్రికలో ఆదివారం వెలువడింది. అయినా జిల్లా వైద్యాధికారులు చర్యలు శూన్యం స్టాఫ్ నర్స్ లే హుకుంపేటలో డాక్టర్ అవతారం ఎత్తుతున్నారు. సోమవారం ఇద్దరు వైద్యులకు సాయి మోహన్ రెడ్డి, సౌజన్యలకు విధులకు హాజరు కాలేదు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హుకుంపేటలో తూతూ మంత్రంగా డిఎంహెచ్ ఓ జామల్ భాష సందర్శించారు. వైద్యులు చేసిన తప్పులను మందలించారు తప్ప చర్యలు శూన్యం. మంగళవారం కూడా వైద్యాధికారి సౌజన్య పీహెచ్ జడ కాన రాలేదు. జిల్లా అధికారులు సహకారంతోనే వైద్యాధికారులు విధుల దుమ్ము కోరుతున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విధులకు హాజరుకాని వైద్య అధికారులకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటే ఇటువంటి సంఘటనలు పునర్వతం కాకుంటే ఉంటాయని రోగులు కోరుతున్నారు. జిల్లాకు కూతవిట్టి దూరంలోనే హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది. వైద్యాధికారుల అందుబాటులో లేకపోతే మారుమూల పిహెచ్ లో పరిస్థితి ఎలా ఉంటదో ఈ పరిస్థితి చూస్తే అర్థమవుతుంది. హెడ్ క్వార్టర్ లో 24 గంటలు విధులకు వైద్యాధికారులు ఇద్దరిలో ఒకరైన అందుబాటులో ఉండాలి. కానీ 12 గంటల వరకే విధులు నిర్వహిస్తున్నారు అది కూడా వైద్యాధికారులకు కాస్త భారం ఉన్నట్లు తెలుస్తుంది. పేదలకు వైద్య సేవలు అందించాలన్న దృక్పథం సామాజిక స్పృహ లేకపోతే వైద్యులకు ఎన్ని కోట్లు ఖర్చుపెట్టిన వైద్య సేవలు అందించే విషయంలో వృధా అని చెప్పవచ్చు. మే నెల నుంచి సీజనల్ వ్యాధులు సంభవిస్తుంటాయి అటువంటి పరిస్థితుల్లో పీహెచ్ లో వైద్యులు అందుబాటులో లేకపోతే రోగులు ఎక్కువగా పెరిగిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. హెడ్ కోటర్లు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని రోగులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి విధుల దుమ్ము కోదుతున్న వైద్యధికారులపై చర్యలు తీసుకొని హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటులో విధంగా చూడాలని కోరుతున్నారు. ఇప్పటికైనా విధులకు దుమ కొట్టిన వైద్యాధికారుల పైన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

విద్యార్థుల్ని శారీరక ఇబ్బందులకు గురిచేసిన వార్డెన్ తక్షణమే సస్పెండ్ చయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - మక్కువ : ఏకలవ్య స్కూల్ వార్డెన్‌ని తక్షణమే సస్పెండ్ చేయాలి. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి కుమార్ డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కడ పని చేస్తున్న ఏఎన్ఎం డ్రెస్ పోయిందన్న నేపథ్యంలో విద్యార్థులని 8 నుంచి 9 వరకు మోకాళ్లతో మరియు 9 నుంచి 12 వరకు కప్పగెంతులు వేయించి విద్యార్థుల్ని శారీరక ఇబ్బందులకు గురిచేసిన వార్డెన్ తక్షణమే సస్పెండ్ చేయాలని అన్నారు. ఉదయం విద్యార్థులు తీవ్రమైన కాళ్ల నొప్పులతో ఇబ్బంది పడుతున్నారని తమకు తెలియజేశారన్నారు. ఇంత ఇబ్బంది పడుతున్నా విద్యార్థులు, తల్లిదండ్రులకు సమాచారం ఇస్తే దీనికి రెట్టింపు పనిష్మెంట్ ఇస్తానని వార్డెన్ విద్యార్థులకు హెచ్చరించడం పై మండిపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలుకు పోయి ప్రశ్నించగా తమకు ఎటువంటి సమాచారం లేదని ప్రిన్సిపాల్ గారు అనడం ఎంతో బాధాకరమైన విషయం అన్నారు. అలాగే ఇంతవరకు పేరెంట్స్ కమిటీ పెద్దగా నిర్వహించలేదని కమిటీ చైర్మన్ మల్లయ్య అన్నారని అన్నారు.విద్యార్థులకు సరైన సదుపాయం లేక సరైన భోజనాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడు తతున్నారన్నారు.విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫల మైయిందన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. అలాగేశారీరక వత్రికి గురి చేసిన వాటిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల విద్యార్థులు తల్లిదండ్రులతో పెద్ద ఎత్తున అందరం చేవడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వికాస్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.